ప్రజాశక్తి

గురువారం 22 ఆగస్టు 2024 8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా

అన్నదాతకు నీటి కష్టాలు


శెరీవేల్పూరులో మోటార్లతో నీరు పడుతున్న దృశ్యం



- నీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తం
- శివారు ప్రాంతాల్లో ఆయిల్ ఇంజన్లతోనే పొలాలకు నీరు
- సాగు ఖర్చులు పెరగడంతో రైతుల ఆందోళన
- అంచనాలకు దూరంగా పంటల సాగు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఆగస్టులోనూ వేసవిని తలపించేలా ఎండలు మండుతున్నాయి. కృష్ణాజిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న వరికి రోజు విడిచి రోజు నీటి తడులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో వేలాది ఎకరాలకు కాలువ నుంచి నేరుగా నీరు అందడం లేదు. వరి పంటకు సంరక్షించుకోవడానికి ఆయిల్ ఇంజన్లకు ఉపయోగించాల్సి వస్తోంది. డీజిల్, ఇంజన్ కిరాయిలకు అధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని, సాగు ఖర్చులు పెరిగి గుల్లవుతున్నామని రైతులు వాపోతున్నారు. మరోపక్క ఖరీఫ్ సీజన్‌లో నిర్దేశించుకున్న సాగు లక్ష్యం చేరడంలోనూ జిల్లా వెనకబడుతోంది.

గుడివాడ మండలం శెరీవేల్పూరుతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో నాట్లు, వెద పద్ధతిలో సాగు చేసిన పంట పొలాలకు నీరు అందడం లేదు. దివిసీమలోని ఈస్టు, సౌత్ చానల్స్ పరిధిలోని కోడూరు, నాగాయలంక మండలాల్లో సాగు నీరందక నాట్లు వేయలేని పరిస్థితి నెలకొంది. ఈ కాలువల పరిధిలో జరుగువానిపాలెం, పాదాలవారిపాలెం, తాడంకివానిదిబ్బ, మందపాకల, చింతకూళ్ల, బెల్లంకొండవానిపాలెం తదితర ప్రాంతాల్లో నాట్లు వేయడానికి నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇంజన్ల ద్వారానే నీటిని పొలాలకు అందిస్తున్నారు. ఈ విధంగా జిల్లాలో 75 వేల ఎకరాలకుపైగా పంట భూములకు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని అందించాల్సి వస్తోంది. ఒక్కో ఎకరాకు నాటు అవసరాలకు నీరు తోడటానికి ఆయిల్‌కు, ఇంజన్ కిరాయికి రూ.వెయ్యి, నాటు, వెద జల్లిన పొలాల సంరక్షణకు రూ.600 వ్యయం చేయాల్సి వస్తోంది. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో ఈ నెల 20 రోజుల్లో రెండు నుంచి మూడు దఫాలు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటి తడులు ఇవ్వాల్సి వచ్చింది. దీంతో జిల్లాలోని రైతులపై రూ. కోటికిపైగా అదనపు భారం పడింది.

అస్తవ్యస్తంగా నీటి పారుదల వ్యవస్థ

ఎగువున మెరక భూములకు, దిగువ ప్రాంతాల్లోని పల్లపు భూములకు అవసరమైన విధంగా నీరు (మిగతా 2లో)

కృష్ణాజలాలు సరఫరా చేయండి

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ
- ఎ.కొండూరులో నాల్గో రోజూ నేతల పర్యటన

ప్రజాశక్తి-ఎ.కొండూరు

కృష్ణాజలాలను ఎ.కొండూరు మండలంలోని ప్రతి ఒక్క ఇంటికి యుద్ధప్రాతిపదికన సరఫరా చేయాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి సమస్యలపై నాల్గో రోజు బుధవారం కోమటికుంట, లక్ష్మీపురం, రామచంద్రాపురం, గొల్లమందల తండా, రేపూడి గ్రామాల్లో సిపిఎం బందం పర్యటించింది. ఈ సందర్భంగా డి.వి.కృష్ణ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో కొందరు కాళ్లు, నడుము నొప్పులతో మరికొందరు మంచం పట్టి ఇళ్లకే పరిమితమయ్యారని అన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కృష్ణా జలాలను సరఫరా చేయాలని, వారికి ఉచితంగా ప్రభుత్వమే వైద్య సేవలందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పర్యటిస్తున్న తమ బృందానికి ప్రజల నుండి సమస్యలు వెలువెత్తుతున్నాయని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వం కనీస సౌకర్యాలను కూడా కల్పించలేకపోతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మండలంలోని ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలను విష జ్వరాలు పట్టిపీడిస్తున్నాయని, దీని కారణం దోమలని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్లే దోమలు వృద్ధి (మిగతా 2లో)


కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నేతలు



ప్రకృతి సేద్యంతో పర్యావరణానికి మేలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

ప్రజాశక్తి-మైలవరం

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యంతో పాటు పర్యావరణానికీ ఎంతో మేలు జరుగుతుందని, జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయంలో చెవుటూరు రైతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని (మిగతా 2లో)

భారత్ బంద్ ప్రశాంతం

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో బుధవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. అంబేద్కర్ యువసేన, మాల మహానాడు, చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకోలు, అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ...వార్తలు లోపలి పేజీల్లో



గుడివాడ బస్టాండ్ వద్ద బస్సులను అడ్డుకుంటున్న ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నేతలు



వైద్యురాలి మృతిపై నిరసనల వెల్లువ

కోల్‌కత్తాలోని ఆర్‌జి కార్ ఆస్పత్రిలో వైద్యురాలిపై అత్యాచారం, హత్యను నిరసిస్తూ బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, కొవ్వొత్తుల ర్యాలీలు, మానవహారాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ లెనిన్ సెంటర్‌లో నిర్వహించిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, భవానీపురంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, మాచవరంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి పాల్గొన్నారు. ...వార్తలు 4వ పేజీలో

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : కమిషనర్



ప్రజాశక్తి-విజయవాడ

రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలను ఎటువంటి లోపం లేకుండా తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న భద్రతా చర్యలకు కమిషనర్ స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఇంజనీరింగ్ శాఖ వారు ఆమోదం కోసం ప్రతిపాదించిన అంశాలను ఫీల్డ్ విజిట్ చేసి పరిశీలించారు. అందులో ముఖ్యంగా రోడ్ సేఫ్టీ భద్రత చర్యల్లో భాగంగా వేముల శ్యామల దేవి వారి రోడ్డు, విశాలాంధ్ర రోడ్డు, ఏఎస్ రామారావు రోడ్డు, సింగనగర్ శాంతినగర్, ఎక్సెల్ ప్లాంట్, వాంబే కాలనీ మరియు పైపులు రోడ్డు ప్రాంతాలలో రోడ్ లో ఇంజనీరింగ్ శాఖ వారు ప్రతిపాదించిన అంశాలపై విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర స్వయంగా ఫీల్డ్ లో పరిశీలించారు. ప్రజలకు భద్రత కల్పించే విషయంలో ఎటువంటి లోటుపట్లు లేకుండా చూసుకోవాలని, తనే స్వయంగా ప్రాంతాలన్నీ వీక్షించి అధికారులకు సూచనలు చేశారు.అందులో భాగంగా 23వ డివిజన్లోని దాసరి వారి వీధిలో కొత్త రోడ్డు ప్రతిపాదనకు కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. పాత రాజీవ్ నగర్ లోని పాత కమ్యూనిటీ హాల్ పరిశీలించారు. ఆ కమ్యూనిటీ హాల్ను పడగొట్టకు ఇంజనీరింగ్ శాఖ వారు ప్రతిపాదించగా, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతిపాదనను క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్టెబిలిటీ ఉందా లేదా అని చూసి పడగొట్టుటకు ఆదేశాలు ఇచ్చి, డిమాలిష్ చేసిన తర్వాత పరిసరాలు మొత్తం పరిశుభ్రంగా ఉంచుతూ పార్క్ ను అభివద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అనతరంఐకానిక్ పార్క్ ను సందర్శించి పరిశీలించారు పూర్తి స్థాయి వివరాలతో ఐకానిక్ పార్క్ కు సంబంధించిన నివేదికను ఇవ్వమని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వసతి గృహాలపై ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు బుధవారం డీఆర్‌డీఏ కార్యాలయంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు (ఏఎస్‌డబ్ల్యూవోలు), హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల (హెడబ్ల్యూవో)తో సమావేశం నిర్వహించారు. వసతి గృహాల్లో వంద శాతం బోర్డర్స్ నమోదు, సిబ్బంది హేతుబద్ధీకరణ, వసతి గృహాల్లో పారిశుధ్యం, మెస్ నిర్వహణ, మెనూ పటిష్ట అమలు, ఆరోగ్య పరీక్షలు తదితరాలపై సమావేశంలో సూచనలు చేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఇందుకు ఇప్పటినుంచే ప్రణాళికాయుతంగా పనిచేయాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

అన్నదాతకు నీటి కష్టాలు

అందించడానికి కాలువలపై లాకుల సిస్టమ్ ఉంది. భూములన్నిటికి నీరు పారుదల అయ్యేలా కాలువల్లో నీటి మట్టాన్ని రెగ్యులేట్ చేస్తూ ఉండాలి. ఈ లాకుల షట్టర్లు చాలా ప్రాంతాల్లో పగిలిపోయాయి. వీటిని పూర్తి స్థాయిలో రెగ్యులేట్ చేయడానికి అవసరమైన లస్కర్ల కొరత ఉంది. దీంతో ప్రకాశం బ్యారేజీ నుంచి అధికంగా నీరు విడుదల చేస్తున్నా రైతులకు నీటి సమస్య తప్పడం లేదు. ఈ ఖరీఫ్‌లో జిల్లాలో మొత్తం 1,72,435 హెక్టార్లలో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా. ఆగస్టు 19వ తేదీ నాటికి 1,17,856 హెక్టార్లలోనే పంటలు సాగయ్యాయి. లక్ష్యం కన్నా 54,579 హెక్టార్లలో తక్కువ విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి. 1,65,789 హెక్టార్లలో ప్రధాన పంట వరి సాగవుతుందని అంచనా వేయగా 1,15,483 హెక్టార్లలోనే సాగయింది. నీటి సమస్యతో అంచనా కన్నా 50,306 హెక్టార్లలో వరి విస్తీర్ణం తక్కువగా ఉంది. ఈ క్రమంలో సెప్టెంబర్ నెలాఖరుకు అంచనాల మేరకు పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది.

ప్రకృతి సేద్యంతో పర్యావరణానికి మేలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సజన అన్నారు. బుధవారం జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో ఆమె పర్యటించారు. తొలుత గ్రామ పరిధిలోని రైతులు అనుసరిస్తున్న జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. నేలకు బలం.. పంటకు ఆరోగ్యాన్నిచ్చే జీవామృతం తయారీ విధానాన్ని పరిశీలించారు. జీరో బడ్జెట్ ప్రకతి సాగుతో తాము ఎంతో లాభపడుతున్నామని.. తోటల్లో, చేల గట్ల మీద వేసే అంతర పంటలతో అదనపు ఆదాయం లభిస్తోందని, తాము ఇళ్లలో ఇవే ఉత్పత్తులను వినియోగిస్తున్నామని తెలిపారు. అసక్తికలిగిన వారికి కూడా ఈ సాగు విధానాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సీతాఫలం, ఉమ్మెత్త, వేప తదితర పది రకాల ఆకులతో తయారుచేసే కషాయం మంచి ఫలితాలు ఇస్తోందని వివరించారు. ప్రకతి వ్యవసాయ విధానాల ద్వారా 5204 రకం వరి సాగు ద్వారా మంచి రాబడి వస్తోందని ఓ రైతు తెలిపారు. అనంతరం చెవుటూరులోని అంగన్వాడీ ప్రీ ప్రైమరీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాల అమలుతీరును పరిశీలించారు. చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఆహార నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి.. ట్రేలో విత్తనాలు చల్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి టీచింగ్ ప్లాన్ ప్రకారం బోధన జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయాలని ఆదేశించారు. బడిబయట పిల్లలు ఉండకుండా ప్రత్యేకంగా సర్వే నిర్వహిస్తున్నామని, వంద శాతం పాఠశాలల్లో నమోదు జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు వివరించారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి జి.మోహన్‌బాబు, ఎంపీడీవో పి.అనురాధ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కృష్ణాజలాలు సరఫరా చేయండి

చెందుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోట కళ్యాణ్, మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, నాగరాజు, సోమేశ్వరరావు, సుధాకర్, మురళీ, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు డిఎస్‌సి ఉచిత కోచింగ్

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని నిరుద్యోగ గిరిజన యువత అయ్యిన (బిఇడి - డిఇడి) కోర్సులు, టెట్ (టిఇటి) పాసైన గిరిజన కులానికి చెందిన నిరుద్యోగ యువత కు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అర్హతలు కలిగిన వారికి డిఎస్‌సి ఉచిత కోచింగ్ ఇవ్వడంతో పాటుగా వసతి,భోజన సౌకర్యం కలిగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సుజనా ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు డిగ్రీ, బిఇడి, డిఇడి, టెట్ పాసైన వారి మార్కుల ప్రకారంగా మెరిట్ జాబితా ఆధారంగా (లేదా) ఏదైనా స్క్రీనింగ్ టెస్ట్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయబడతారు.మహిళలకు 33 1/3 శాతము రిజర్వేషను ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. బిఈడి, డిఇడి, టెట్ (టిఇటి) కోర్సులలో పాస్ అయ్యిన నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు వారి పూర్తి బయోడేటాతో పాటు వారి విద్యార్హత, కులధవీకరణ పత్రము, రేషను కార్డు , ఆధారు కార్డు, పాసుపోర్డు సైజు కలర్ ఫోటోతో పాటు బిఈడి-డిఈడి , కోర్సులలో ఉత్తీర్ణత సాధించిన ధవీకరణ పత్రము, ఇతర సంబంధిత ధవీకరణ పత్రము నకలులను గెజిటెట్ అధికారి వారచే ధవీకరించి అట్టేస్తాషన్ , అభ్యర్థుల బయోడేటాకు జతపరచి, పూర్తి చేసిన దరఖాస్తులను, జిల్లా గిరిజన సంక్షేమ మరియ సాధికారత అధికారి కార్యాలయం, డోర్ నెంబర్ 49-9-10-1 విష్ణు నగర్ గుణదల ఏలూరు రోడ్ సదరన్ పవర్ ఆఫీస్ పక్కన, విజయవాడ కార్యాలయంలో దరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 9666392500ను సంప్రదించవచ్చునని కలెక్టర్ తెలిపారు.

సిపిని కలిసిన కృష్ణమూర్తినాయుడు

ప్రజాశక్తి-విజయవాడ: అడిషనల్ ఎస్‌పి నుండి నాన్ క్యాడర్ ఎస్‌పిగా ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబును ఎం.కష్ణ మూర్తి నాయుడుబుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఏపి రాష్ట్రంలో అడిషనల్ ఎస్.పి.లు, ఎస్.పి.లు (నాన్ క్యాడర్) గా పలువురు పదోన్నతి పొందారు. వీరిలో ఎన్‌టిఆర్ జిల్లా క్రైమ్ ఏ.డి.సి.పి.గా విధులు నిర్వహిస్తున్న ఎం.కష్ణ మూర్తి నాయుడు అడిషనల్ ఎస్‌పి నుండి ఎస్‌పిలు (నాన్ క్యాడర్)గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో ఈ రోజు పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.





వయ్యారి భామ కలుపు మొక్కలు తొలగిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త సుధారాణి, సిబ్బంది

వయ్యారిభామ కలుపు మొక్కతో చేటు

ప్రజాశక్తి-ఉయ్యూరు : వయ్యారిభామ కలుపుమొక్క పంట దిగుబడి గణీయంగా తగ్గించడమే కాక మనుషులు, పశువుల ఆరోగ్యంపై అధికమైన దుష్ప్రభావం చూపుతుందని ఆచార్య ఎన్ జి రంగా చె రకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డి.సుధారాణి అన్నారు. ఈనెల 19 నుంచి 23వర కు జరుగుతున్న 19వ జాతీయ వయ్యారిభామ కలుపునివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక వ్యవసాయ క్షేత్రంలో వయ్యారిభామ కలుపుమొ క్కల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈకలుపు మొక్క వలన మనుషులకు ప్రమాదకరమైన ఎగ్జిమా, ఉబ్బసం, బ్రాంకైటిస్ వ్యాధులు వస్తాయన్నారు. ఈమొక్క పువులోని పిప్పొడిని పీలిస్తే జలుబు, కళ్లు ఎర్రబడడం, కను రెప్పలు వాపు కలుగుతుందన్నారు. పుష్పించక ముందే ఈమొక్క లను ఏరివేసి నాశనం చేయాలని సూచించారు. శైలజా రాణి, బోధనేతర సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో వృక్ష శాస్త్రం బోధించుటకు గెస్ట్ లెక్చరర్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ రేఖారాణి తెలిపారు. ఈ మేరకు విలేకరులకు లెక్చరర్ పోస్టుకు సంబంధించి వివరాలు తెలుపుతూ పీజీలో సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గలవారు 23వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల్లోపు తమ దరఖాస్తులను కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయాలని కోరారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు 24వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు మచిలీపట్నంలోని లేడీ యాంప్తల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకవాలని తెలిపారు. ఇందు లో అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వ నున్నట్లు ప్రిన్సిపల్ చెప్పారు.

బుద్ధవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-గన్నవరం : కోల్‌కతా వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి నిరసనగా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రాత్రి గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు విద్యా ర్థులు పాల్గొని గ్రామంలోని వీధులలో నినాదాలు ఇస్తూ తిరిగారు. గ్రామ సర్పంచ్ బడుగు బాలమ్మ మాట్లా డుతూ సమాజంలో మహిళా భద్రత లోపించిందని ప్రతి ఒక్కరు కూడా మహిళల పట్ల గౌరవంగా మెలిగేలా చూసుకోవలసిన బాధ్యత కుటుంబ సభ్యులదే అన్నారు. బడుగు మరియదాసు, కంభం పాటి లక్ష్మి, ముద్రబోయిన శ్రీనివాసరావు, గండికోట వెంకటేశ్వరావు, అవరమ్మ, సుజాత పాల్గొన్నారు



కొవ్వొత్తుల ప్రదర్శన దృశ్యం

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

• గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు



ఎల్ఓసి అందజేస్తున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి-గన్నవరం : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదలకు వరం లాంటిదని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకర్గం కేసరపల్లి గ్రామానికి చెందిన ఉమ్మనేని పార్వతి అనే మహిళా కేన్సర్‌తో బాధపడుతూ హైదారాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతోంది . ఈ మేరకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా యార్లగడ్డ సిఫార్సు మేరకు చికిత్స నిమిత్తం రూ.1.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేశారు. దానిని బుధవారం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తన కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. అర్హులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ సూచించారు.

అనుమతిలేని వేబ్రిడ్జికి నోటీసులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : గండిగుంట గ్రామ పరిధి 180/5 సర్వేనంబరులో అనుమతి లేకుండా నిర్మిస్తున్న వేబ్రిడ్జి యజమాని ఎన్. శేషగిరిరావుకు విజయవాడ సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ నోటీసు జారీచేసి అనుమతులు తీసుకునే వరకు నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశించారు. ఏపీ సీఆర్డీఏ యాక్ట్ సెక్షన్ 115(1), 116(1)ప్రకారం సీఆర్డీఏ అనుమతి లేకుండా వేబ్రిడ్జి నిర్మాణం చేస్తున్నందున వారంరోజుల్లో సంజాయషీ ఇవ్వాలని కమిషనర్ నోటీసులో పేర్కొ న్నారు. అనుమతి లేకుండా వేబ్రిడ్జి నిర్మాణాన్ని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ఈ మే నెలలో రాష్ట్రలోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డికి ఫిర్యాదు చేశారు. లోకాయుక్త ఆదేశాలమేర సీఆర్డీఏ కమిషనర్ తగిన చర్యలు తీసుకున్నారని, అదేవిధంగా వేబ్రిడ్జికి ఇచ్చిన విద్యుత్ కనెక్షన్ కూడా కమిషనర్ ఆదేశాల మేర కొద్ది రోజుల క్రితం ఆ కనెక్షన్ తొలగించినట్లు శ్రీనివాసగౌడ్ బుధవారం ఓ ప్రక టనలో తెలిపారు.

భారత్ బంద్ ప్రశాంతం

ప్రజాశక్తి - గుడివాడ : భారత్ బంద్‌లో భాగంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు, బిఎస్‌పి కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. బుధవారం గుడివాడలో బంద్‌ను ఉదయం స్థానిక బస్టాండు వద్ద బస్సులను నిలుపుదల చేశారు. పట్టణంలో జరిగిన బంద్‌కు ప్రభుత్వ, వ్యాపార, పాఠశాలలు, సినిమాహాల్స్ సహకరించారు. ఈ సందర్భంగా అదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, బిఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి దారం కరుణాకర్, దళిత సంఘాల జెఏసీ నాయకులు దారం ఉపేంద్ర, జి.శ్రీకాంత్ మాట్లాడారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** మాల మహానాడు అంబేద్కర్ యువజన సంఘాలు ఐక్య కార్యచరణతో బంద్ నిర్వహించారు. కాగా ఆందోళనకారులు ఆర్టీసీ బస్సులను అడ్డుకోకుండా సీఐ యువకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాసరావు సిబ్బందితో అవనిగడ్డలోని పలు ప్రధాన కూడలిలో పికెట్ ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు దిడ్ల కిరణ్, దాసరి విజయ్ కుమార్, కర్ర రమేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి** : పెదపా రుపూడి మండలంలోని చినపా రుపూడి, ఎలమర్రు, ఈదురమద్దాల, వెంట్రాప్రగడ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలను మూసి వేయించారు. వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. **పామర్రు** : పామర్రులో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బంద్ నిర్వహించింది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను మూసి వేయించారు. సమితి నాయకులు నందిపు నాంచా రయ్య, దాసరి భాను, దాసిర అశోక్, చిన్నం శ్రీనివాసరావు, పెయ్యల రాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం, హనుమాన్ జంక్షన్‌లలో మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముందుగా పెరికీడు గ్రామంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం షాపులు, కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను, షాపులను, బ్యాంకు లు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించారు. బాపులపాడు మండలం లోని వేలేరు, వీరవల్లి, పెరికీడు, కానుమోలు గ్రామాల్లో పాఠశాలాలను మూయించారు. రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాల మహానాడు ఆధ్వర్యంలో గన్నవరం బస్టాండ్ ఎదురు ఏలూరు రోడ్డు లో రాస్తారోకో నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు, రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు, పాల్గొన్నారు .**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : గుడ్లవల్లేరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార దుకాణాలు, స్కూల్స్, బ్యాంకులు మూసివేసి బంద్ నిర్వహించారు. దళిత నాయకులు పెయ్యల సురేష్ బాబు, నాని, పులి రమేష్, కంచర్ల సుధాకర్, గుదే రవి పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు మండలంలో...



అవనిగడ్డలో...

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : బంద్ సందర్భంగా కృష్ణా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, విద్యాసంస్థలు, ముఖ్య కూడళ్ల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ఇందుపల్లి రవి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 7 బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. అలాగే అదే గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.3200 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇద్దరు అధికారులకు నోటీసులు

ప్రజాశక్తి-కంకిపాడు : రెండు నెలల క్రితం కంకిపాడు లాకు సెంటర్ నుండి బచ్చుపేట మీదుగా బొడ్డపాడు వెళ్ళు రహదారి దుస్థితిపై, ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థల గురించి ప్రజా సమస్యల వేదికలో యలమంచిలి కిషోర్ బాబు ఫిర్యాదు చేశారు. దీనిపై పనులు పూర్తికాకపోయిన పూర్తయినట్లు పంచాయతీరాజ్ సూపరింటెండ్ ఇంజనీర్, రహదారుల,బిల్డింగ్ ఇంజనీర్లు సిఎంఒకు తెలియజేశారు. పనులు పూర్తికాలేదని ఫిర్యాదుదారు యలమంచిలి కిషోర్ బాబు తిరిగి ఫిర్యాదు చేయగా సిఎంఒ అధికారులు ఆగ్రహించి సదరు అధికారులు ఇద్దరికీ షోకాజ్ నోటీసు ఇవ్వమని కష్ణాజిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కలెక్టర్ ఇరువురు అధికారులకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.




అన్నదానం నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-పెడన : అన్ని దానాల్లో కల్లా పేదలకు అన్నదానం చేయడం ఎంతో అభినందనీయమని కమిషనర్ వెంకటరామయ్య పేర్కొన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక రామలక్ష్మి కాలనీలోని అమ్మ ఫుడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వికలాంగులైన మల్లికార్జునరావు చౌడేశ్వరి దంపతులు వద్ధులకు, వికలాంగులకు, పేదలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కేంద్ర మాజీ మంత్రి, సినీ నటులు చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని గురు వారం నాగా యలంకలో నిర్వహించే స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధ వారం కృష్ణాజిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగాయలంక సబ్ బ్రాంచ్ అధ్యక్షులు భోగాది శివ విష్ణువర్ధన్ బుధవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ను ఆయన కార్యాలయం వద్ద కలిసి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన వాలు పోస్టర్లను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

దుర్గమ్మను దర్శించుకున్న తనికెళ్ల భరణి


తనికెళ్ళ భరణికి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఒ రామారావు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అమ్మవారి దర్శనార్థం ప్రముఖ చిత్ర నటులు తనికెళ్ళ భరణి బుధవారం విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈఓ శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం, పుస్తకాలు అందజేశారు. అనంతరం వీరు శ్రీ మల్లేశ్వర స్వామివారిని దర్శించుకొని స్వామి వారి కీర్తనలు ఆలపించారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి, భవానీపురం : స్థానిక భవానీపురం 42వ డివిజన్‌లోని లలితా నగర్ మెయిన్ రోడ్డు బిటి రోడ్డు పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా యేదుపాటి మాట్లాడుతు ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే స్థానిక ఎంఎల్‌ఏ సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ఆయన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. కాగా ఈ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో స్థానిక పెద్దలు నెలకుర్తి వెంకటరావు, తాటికొండ సాయిబాబు, మహ్మద్, పైడి సూరిబాబు కె, నాగభూషణం, పచ్చ మల్లికార్జున, మహంకాళి నాగేంద్ర, రంగయ్య, హెూటల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ఐక్యత చాటుతున్న శ్రీ నగరాల సంఘం

'నగరాలకు ప్రాధాన్యత కల్పించాలి'

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

త్వరలో ఎన్.డి.ఏ కూటమి పార్టీలు ప్రకటించనున్న నామినేటెడ్ పదవుల్లో నగరాల సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డా. ఎన్.వి. రావు మంగళవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కెఎల్ రావు నగర్‌లో గల శ్రీ నగరాల సంఘం అంధ్రప్రదేశ్ బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్.వి. రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం పూర్వం నుంచి స్వాతంత్ర్య సమరయోధులుగా అనంతరం ఐదు పర్యాయాలు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నంచి నగరాల కులస్తులు ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. నగరాల సామాజిక వర్గానికి మంచి ఉన్నత పదవులను నామినేట్ చేసి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరిని, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాయన శేఖర్‌బాబు, వర్కింగ్ ప్రసిడెంట్ నల్లాని సూర్యారావు, ఉపాధ్యక్షులు శీరం వెంకట్రావు, మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కోశాధికారి, న్యాయవాది పిళ్ళా శ్రీను, నగరాల సంఘం జిల్లా అధ్యక్షుడు అడ్డూరి రాము, సంయుక్త కార్యదర్శి మజ్జి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి దేహశుద్ధి

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేశారు. ఉపాధ్యాయునిపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు భవానీపురం హెచ్.బీ. కాలనీకి చెందిన బాలిక చిట్టినగర్‌లోని చైతన్య స్కూల్‌లో 8వ తరగతి చదువుతోంది. అదే స్కూల్‌లో లెక్కలు టీచర్‌గా పనిచేస్తున్న హేమంత్ పోతిన (36) విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. విద్యార్థిని తల్లిదండ్రులకు విషయం తెలపడంతో పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయున్ని నిలదీశారు. అనంతరం టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ కొండలరావుకు విద్యార్థిని కుటుంబీకులు బుధవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు


మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి, భవానీపురం : చాలాకాలాంగా అపరిష్కృతంగా వున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పశ్చిమ నగర అధ్యక్షులు, సిపిఎం ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. 50వ డివిజన్ మున్సిపల్ కార్మికుల యూనియన్ సమావేశం బుధవారం గొల్లపాలెం గట్టు మాస్టర్ పాయింట్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పెండింగ్ హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలని, యూనిఫామ్, సబ్బులు, నూనెలు, చెప్పులు, ఇవ్వాలన్నారు. చెత్త సేకరణ బళ్ళు రిపేర్లు చేయాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కార్మికులు, 60 ఏళ్ళు దాటిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. నిలుపుదల చేసిన సంక్షేమ పథకాలు పునరుద్ధరణ చేయాలని, సంక్షేమ పథకాలు అమలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం పూర్తి సెలవు దినంగా కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యలను ఈనెల 28న జరిగే కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావిస్తానని సత్యబాబు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు పశ్చిమ నగర యూనియన్ నాయకులు సుబ్రమణ్యం, ఏసుబాబు, దుర్గ, నూకాలమ్మ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్ల కొనుగోళ్లు చట్టవిరుద్ధం

జగ్గయ్యపేట : పట్టణంలోని అనధికారికంగా ఏర్పాటు చేయబడిన లే అవుట్లలో స్థలం లేక ప్లాట్లు కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం అని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగమల్లేశ్వర రావు అన్నారు. ఈ ప్లాట్లకు ప్రభుత్వ నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేయుటకు చర్యలు తీసుకుంటామని అటువంటి స్థలం లేక ప్లాట్లలో ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసేది లేదని తెలిపారు. ఈ మేరకు వివరాలను బుధవారం ప్రకటనలో తెలిపారు. మౌలిక వసతులు కౌన్సిల్ వారి అనుమతుల మేరకు నిలుపుదల చేస్తామని తెలిపారు. అనధికారికంగా లే-అవుట్లు ఏర్పాటు చేసిన స్థల యజమానులకు/డెవలపర్లకు నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

వైద్యురాలి మృతిని నిరసిస్తూ ర్యాలీలు

ప్రజాశక్తి - విజయవాడ: జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు మెడికో కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్‌రావు డిమాండ్ చేశారు. మెడికోపై జరిగిన హత్యాచారం, హత్యను ఖండిస్తూ, దోషులను తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో బుధవారం ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ... దోషులు ఎంతటి వారయినా ఖఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, బాధితులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు ఉద్యమిస్తుందని హెచ్చరించారు. అత్యంత దారుణమైన ఘాతుకానికి కారణమైన కళాశాల ప్రిన్సిపాల్‌ను శిక్షించాల్సిన ప్రభుత్వం, అతనికి క్లీన్‌చిట్ ఇచ్చి ఈ కళాశాల నుంచి తప్పించి, వెంటనే మరొసటి రోజుకే మరొక ఉన్నతమైన కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి కల్పించడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్ని ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. మెడికోపై జరిగిన నిర్భయ-2 ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ కె ధనలక్ష్మి మాట్లాడుతూ...మెడికోపై అత్యాచారం, హత్య చేసిన ఘటనలో దోషులను పట్టుకోవడంలో ఘోరంగా విఫలమై, దోషులకే అండగా నిలుస్తున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ కమల, సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు కె దుర్గారావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎంవి సుధాకర్, షాపు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వై సుబ్బారావు, ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎం సీతారాములు, సిఐటియు జిల్లా ట్రెజరర్ ఎం శ్రీనివాస్, నాయకులు ఎం బాబూరావు, ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా నాయకులు ఎల్ రాజు, అంగన్‌వాడీ వర్కర్స్‌యూనియన్ జిల్లా అధ్యక్షులు టి గజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ కమిటీల ఆధ్వర్యంలో కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాల, అలాగే రాధానగర్‌లోని జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో ఎక్కడికక్కడ ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు బుధవారం జరిగాయి. డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి కృష్ణ, నాగేశ్వరరావు మాట్లాడుతూ...కలకత్తా మెడికో ఘటన అత్యంత దారుణమని అన్నారు. ఐద్వా నాయకులు ఝాన్సీ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. **భవానీపురం :** ఇటీవల కలకత్తా వైద్య విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యాన్ని వ్యతిరేకిస్తూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో భవానీపురంలోని నేతాజీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో భవానీపురంలోని క్రాంబ్వేరోడ్డు, ఆర్టీసీ వర్కుషాపు రోడ్డు, పలు వీధుల్లో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మహిళలకు ముఖ్యంగా విద్యార్థినులపై ఎటువంటి నేరాలు జరగకుండా పటిష్టమైన వ్యవస్థను రూపొందించాలని కోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకూ మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, వీటి నియంత్రణకు ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కఠిన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కుండనాల శేషుమణి, గాదె ఆదిలక్ష్మి, కె.వెంకటరత్నం, నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ కె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ కె. అరుణ, శిరీష, కె. లావణ్య, టీచర్ గాయత్రి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అజిత్ సింగ్ నగర్ :** పాయకాపురం జూనియర్ కాలేజీ విద్యార్థులు సిబ్బంది, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకులు కె.శ్రీదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నాగేశ్వరావు, వెంకటేశ్వరరావు, ఐద్వా నాయకులు శ్రీదేవి ఝాన్సీ సుజాత పాల్గొన్నారు. **కంచికచర్ల :** స్థానిక ఎన్‌టిఆర్ జూనియర్ కాలేజీ వద్ద విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ షేక్.జాహిదా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు. **విజయవాడ :** కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారాన్ని ఖండిస్తూ మాచవరం అంబేద్కర్ భవన్‌లో 'పూలే - అంబేద్కర్' ట్యూషన్ పాయింట్ విద్యార్థులు, స్థానిక మహిళలు, కెవిపిఎస్ సిటీ, జిల్లా, రాష్ట్ర నాయకులతో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్రమాల్యాద్రి బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలోనూ, మూడోసారి మళ్ళీ అధికా రంలోకి వచ్చాక దేశ సామాజిక పరిస్థితులు, మరింత భయంకరంగా మారాయన్నారు. జిల్లా కార్యదర్శి జి.నటరాజు, కోలవెన్ను ప్రభావతి మాట్లాడుతూ పట్టపగలే మహిళలకు రక్షణ లేకుండా పోయిం దని వాపోయారు. **మైలవరం :** కలకత్తాలో ట్రైనింగ్ డాక్టర్‌పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిఐటియు మైలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా బోసు బొమ్మ సెంటర్ వరకు చేశారు. సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్. సుధాకర్, ఆశా కార్యకర్త, యూనియన్ నాయకురాలు జ్యోతి పాల్గొన్నారు. **తిరువూరు :** సిఐటియు తిరువూరు, గంపలగూడెం మండలాల కమిటీల ఆధ్వర్యంలో తిరువూరు బోసుబొమ్మ బస్టాప్ సెంటర్‌లో అగన్వాడీ, ఆశా కార్యకర్తలు ధర్నా చేశారు. మద్దతుగా పాల్గొన్న సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్, సిఐటియు, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోట కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, ఆశ వర్కరు మధ్యాహ్న భోజన కార్మికులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** కంభంపాడు సెంటర్లో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరావు ఎం.సోమేశ్వరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే కళ్యాణ్ పి.ఆనందరావు, పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ కమిటీ ఆధ్వర్యంలో అత్యాచార ఘటనపై నందిగామ గాంధీ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు జి గోపి నాయక్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి కొల్లి సరళ, పాల్గొన్నారు. **విస్సన్నపేట :** సిఐటియు విస్సన్నపేట మండలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో మానవహారం నిర్వహిం చారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సిహెచ్. వి.సూర్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞాన రత్నం, ఐద్వా మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వినుకొండ రంగరాణి, మండల కార్యదర్శి కరెడ్ల ధనలక్ష్మి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్, ఆశ వర్కర్ యూనియన్, సిఐటియు నాయకులు నాగరాజు పాల్గొన్నారు.



నందిగామలో...



మైలవరంలో...


విజయవాడ మాచవరంలో...



జగ్గయ్యపేటలో...



తిరువూరులో...


విస్సన్నపేటలో

చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారమెప్పుడో...?

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్నికల కోసం కోట్లు ఖర్చుపెట్టి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన నాయకులు ఇక్కడ ఉన్నారు. అయితే నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం పట్టణంలో చెత్త సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని చెప్పాలి. గతంలో కలెక్టర్కు విన్నవించగా ఆయన గొల్లనపల్లి ఏరియాలో ఐదు ఎకరాలు కేటాయించినట్లుగా చెప్పారు. దానికి సంబంధించి లిఖితపూర్వకంగా ఎటువంటి కాగితాలు ఇవ్వలేదు. అయినా కొద్ది రోజులు అక్కడ కు చెత్తను తరలించారు. ఆ తర్వాత రైతులు అడ్డం తిరగడంతో కథ మొదటికొచ్చింది. ఫలితంగా అక్కడ చెత్త పోయడం పెద్ద సమస్యగా మారిపోయింది. చెత్త సమస్యల గన్నవరం పంచాయతీ పాలకులకు గుదిబండగా మారింది. ఇంకా చెప్పాలంటే తలనొప్పిగా తయారయింది. పట్టణంలో పోగేసిన చెత్తను తీసుకువెళ్లి ఆగిరిపల్లి రోడ్డులో డంప్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అక్కడ నుంచి మళ్లీ గొల్లనపల్లికి తరలించాలడానికి పంచాయితీ నిధులు లక్షల్లో ఖర్చు పెట్టారు. ఫలితం లేకపోయింది. రెండు సంవత్సరాల నుంచి ఆగిరిపల్లి రోడ్డులో పోసిన చెత్తను కాల్చే సమయంలో చుట్టుపక్కల రైతులు, అటుగా వెళుతున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గన్నవరం


ఆగిరిపల్లి రోడ్‌లో చెత్తకుప్పలు

ఎమ్మెల్యేగా యార్లగడ్డ వెంకట్రావు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆయన అయినా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా బుద్ధవరం, కేసరపల్లి, గన్నవరం పంచాయతీలు మూడూ కలిపి రూ.25 లక్షలతో చెత్తను ఎరువుగా మార్చే యంత్రాలను కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకొని జిల్లా అధికారులకు నివేదిక పంపించారు. ఉత్తర్వులు రాగానే అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికి ఎంత సమయం పడుతుందో తెలియదు. గన్నవరం పంచాయతీలో ఇంటి పన్నుల బకాయిలు 70 లక్షలకు పైగా ఉన్నట్లు తెలిసింది. అదేవిధంగా కేసరపల్లి, బుద్ధవరం పంచాయతీల్లోనూ ఇంటి పన్నుల బకాయిలు ఉన్నాయి. కొంతమంది సిబ్బంది వాటిని వాడేసుకున్న పరిస్థితి లేకపోలేదు. ఈ క్రమంలో చెత్త సమస్య పరిష్కారానికి ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలని ప్రజలు అంటున్నారు.


మంత్రికి చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ అధికారులు

మోపిదేవి ఆలయంలో మంత్రి సవిత

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, జౌళీ శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఘన స్వాగతం పలికారు. మంత్రి సవిత ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి సవితను ఆలయ సహాయ కమిషనర్ సూర్య చక్రధరరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. వేద పండితులు, ఆలయ అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, సర్పంచి దిడ్ల జానకి రాంబాబు పాల్గొన్నారు.


నిహారికకు స్వాగతం పలుకుతున్న బండి రామకృష్ణ

మచిలీపట్నంలో సినీనటి నిహారిక సందడి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా ప్రమోషన్‌లో భాగంగా మచిలీపట్నం విచ్చేసిన సినీనటి కొణిదెల నిహారికకు మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ స్వాగతం పలికారు. మచిలీపట్నంలో కమిటీ కుర్రోళ్ల సక్సెస్ టూర్‌లో భాగంగా మచిలీపట్నం వచ్చిన నిహారిక, చిత్ర యూనిట్ వరం సెంట్రల్ మాల్ లో ప్రేక్షకులతో చిత్రాన్ని వీక్షించారు. తొలుత చిలకలపూడిలో వున్న పాండురంగ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు డివిజన్ ఇంచార్జిలు పద్మ, గణేష్, సాయి,నాగరాజు, శివయ్య, హరి, మైఖేల్ జనసేన పార్టీ శ్రేణులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

రింగ్‌రోడ్డు నిర్మాణానికి సహకరించాలి : ఆర్‌డిఒ


ప్రజాశక్తి-తోట్లవల్లూరు : అమరావతికి ఔటర్ రింగ్ రోడ్డు అన్ని జిల్లాలను కలుపుకుంటూ తోట్లవల్లూరు మండలంలోని బొడ్డపాడు, చిన్నపులిపాక , నార్త్ వల్లూరు,సౌత్ వల్లూరు, వల్లూరుపాలెం గ్రామాల మీదగా వెళుతున్న ప్లాను సిఆర్డిఏ అధికారులు రూపొందించారని ఉయ్యూరు ఆర్డిఓ రాజు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన లాజిస్టిక్ పార్కు ఏర్పాటు చేయడానికి బొడ్డపాడు రెవెన్యూ పరిధిలోని వల్లూరు పాలెం గ్రామ రైతులతో స్థల సమీకరణ కోసం బుధవారం ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. లాజిస్టిక్ పార్క్ నిర్మాణానికి 80 ఎకరాల భూమి అవసరం అవుతుందని, ఈ భూమిని ఇవ్వడానికి రైతులు సుముఖంగా ఉన్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల మండలంలోని అనేక ప్రాంతాలు అభివద్ధి చెందుతాయని అన్నారు. ఈ రింగ్‌రోడ్డు నిర్మాణానికి రైతులు తమ వంతు కషి అందించాలని కోరారు. భూములు ఇచ్చినందుకు రైతులకు ప్రభుత్వం రూ.40 లక్షల వరకు ఎకరా భూమికి


మాట్లాడుతున్న ఆర్‌డిఒ రాజు

ప్రభుత్వం అందించే యోచనలో ఉందని తెలిపారు. ప్రతి ఒక్క రైతు సహకరించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. గతంలోనే ఇక్కడ భూములు రూ. 40 లక్షల వరకు అమ్ముడయ్యాయని ప్రస్తుతం మార్కెట్ ధర ఎక్కువగా ఉందని, దీనిని దష్టిలో పెట్టుకుని రైతులకు మేలు చేసే విధంగా ధరను నిర్ణయించాలని కొంతమంది రైతులు కోరారు. గ్రామ సర్పంచి కొనకాల రాజ్యలక్ష్మి, తహీశీల్దార్ కుసుమకుమారి, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు గుంతలమయం

ప్రజాశక్తి-పెదపారుపూడి : గుడివాడ నుండి పెదపారుపూడి మీదగా విజయవాడ వెళ్ళు ఆర్ అండ్ బి రహదారి విపరీతమైన గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆ రహదారి గుంటలు పడి ఉండటం వలన ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయని మండల వాసులు అంటున్నారు. అధికారులు రహదారికి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలపై (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) ఎన్డీఆర్ఎఫ్ బృందం, స్థానిక అగ్నిమాపక శాఖ సిబ్బంది సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం మంగినపూడి బీచ్ రోడ్‌లోని ఎస్.వి.హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 10వ బెటాలియన్, విజయవాడ టీమ్ కమాండెంట్ వీవీఎన్ ప్రసన్న కుమార్ నేతత్వంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ చర్యలపై మాక్‌డ్రిల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుకోని ప్రమాదాలు, వరదలు, పిడుగులు, భూకంపాలు, తుపాన్లు వంటి ప్రకతి వైపరీత్యాల సమయంలో చేయవలసినవి, చేయకూడనివి ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక దళం ప్రదర్శించారు.విపత్కర పరిస్థితుల్లో ప్రజలు పాటించవలసిన పద్ధతులు, ప్రథమ చికిత్స, సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్), అగ్ని ప్రమాదాలు, ప్రాణ ఆస్తి నివారణ చర్యలపై గణేష్ రెడ్డి, షేక్ బాషా ఆచరణాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ పింటు నంది, అగ్నిమాపక శాఖ ఎస్ఐ జకరియా, తహసిల్దార్ మధుసూదనరావు, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

కెడిసిసి బ్యాంక్ మెరుగైన సేవలందించాలి : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కేడీసీసీ బ్యాంక్ కంప్యూటరీకరణ ప్రక్రియ వేగవంతం చేసి మెరుగైన సేవలు అందించాలని కేడీసీసీ బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు. కేడీసీసీ బ్యాంక్ మహాజనసభ బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో బ్యాంకు పర్సన్ ఇన్చార్జి, జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత బ్యాంకు సీఈవో ఏ. శ్యామ్ మనోహర్ 2024 మార్చి 31వ తేదీతో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు ఆస్తి, అప్పుల పట్టిక, లాభనష్టముల ఖాతా, ఆడిట్ రిపోర్టుతో కూడిన వార్షిక నివేదిక సభకు సమర్పించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర గల కేడీసీసీ బ్యాంకు అనేకసార్లు నాబార్డ్ అవార్డులు అందుకుందన్నారు. బ్యాంకింగ్ సేవలు మరింత విస్తతం చేయడానికి చేపట్టిన కంప్యూటరీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఈ ప్రక్రియ భారంగా అనుకోకుండా ఒక యజ్ఞం లాగా భావించి బ్యాంకు సిబ్బంది, సహకార సంఘాల సిబ్బంది సమన్వయంతో కంప్యూటరీకరణ గడువులోగా పూర్తి చేయాలన్నారు. తద్వారా బ్యాంకింగ్ సేవలు మరింత సులువుగా, సరళతరం కాగలవని అన్నారు. జిల్లా సహకార శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు సేవలు కోర్ బ్యాంకింగ్ స్థాయికి తీసుకు రావాలని లక్ష్యం అన్నారు. జిల్లాలో 100 శాతం రుణాలు వసూలు చేసిన 65 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ప్రతినిధులకు సమావేశంలో జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా డీసివో శ్రీనివాసరెడ్డి, డివిజనల్ కోఆపరేటివ్ అధికారి వివి ఫణి కుమార్, బ్యాంకు జిఎం చంద్రశేఖర్, డిజిఎం ప్రభాకర్, పిఎసిఎస్, బ్యాంకు బ్రాంచీల అధికారులు పాల్గొన్నారు .



బహుమతులు అందిస్తున్న జెసి గీతాంజలి శర్మ



వసతి గృహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

వసతి గృహాల పరిశీలన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: మద్దులపర్వ (అడవి కొత్తూరు)గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ జూనియర్ కాలేజీ హాస్టల్‌ని, రాఘవాపురంలోని బిసి హాస్టల్‌ను రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సందేశ్ పరిశీలించారు. హాస్టల్‌లోని ప్రతిగదిని పరిశీలించి తగుసూచనలు చేశారు. ఓవర్ హెడ్ ట్యాంక్స్‌ని, బాత్రూం, లెట్రిన్‌ని చూసి వార్డెన్‌కి, విద్యార్థులకు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలిపారు. రాఘవాపురం బీసీ హాస్టల్‌లో కిటికీలకు, దోమల మెష్ లేవని గుర్తించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎ కొలికపూడి పర్యటన

ప్రజాశక్తి - గంపలగూడెం: తిరువూరు ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు మండలంలో బుధవారం పలు గ్రామాలను సందర్శించారు. ప్రధానంగా నెమలి గ్రామాన్ని చుట్టేసి రోడ్లు డ్రైన్ల పరిస్థితులను పరిశీలించారు. అక్కడ నాయకులను గ్రామ స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి విద్యా విషయాలు తెలుసుకున్నారు. తిరుగు ప్రయాణంలో పెనుగొలనులో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన బొలగాని వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక కట్టలేరు రహదారి మరమ్మత్తులను పరిశీలించారు. అనంతరం అనుములంకలో ఇటీవల అప్పుల బాధతో మృతి చెందిన చిట్టి బొమ్మ చిన్నకృష్ణ కుటుంబాన్ని సందర్శించి, పరామర్శించారు. ఎంఎల్‌ఎ వద్దకు వచ్చి పలువురు అర్జీలు అందజేశారు.

శుద్ధ నీరు అందించాలని సిపిఎం వినతి

గ్రామంలో కొంతమంది కిడ్నీ రోగులున్నారని, అందువల్ల ఈ గ్రామానికి శుద్ధ నీటిని అందజేయాలని సిపిఎం నాయకులు ఎంఎల్‌ఎకు వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే జల జీవన్ మిషన్ కింద 35 లక్షలు మంజూరు చేసి అరకొర పనులను మాత్రమే చేసినట్లు ఆరోపించారు. ఆ పనులను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, గ్రామానికి మంచినీరు అందించాలన్నారు. గ్రామంలో పూర్వకాలం నుండి అటవీ భూమి సాగు చేసుకుంటున్నారని, అటువంటి రైతులకు పట్టాలు పంపిణీ చేయాలని అర్జీలో వివరించారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధికార పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీరారెడ్డి, సిపిఎం నాయకులు మద్ది రెడ్డి వెంకటరెడ్డి, డివికృష్ణారావు, ఎంఆర్‌కె.బూరుగు నారాయణ, విభిన్న ప్రతిభావంతులు బి.శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - వత్సవాయి : రైతులు, కౌలు రైతులు పంట నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 15 కల్లా పూర్తి చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా అన్నారు. బుధవారం మండలంలోని మక్క పేటలో పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో సాగవుతున్న పత్తి, మిర్చి, వరికి సంబంధించిన పంట నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 15వ తేదీ కల్లా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులందరూ తప్పనిసరిగా సిసిఆర్‌సి కార్డులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వం నుండి అందే ప్రతి పథకానికి పంట నమోదు అయిన రైతులకు మాత్రమే అర్హత కలిగి ఉంటారని తెలిపారు. రైతులందరూ తమ వివరాలతో స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలపాలన్నారు. తహశీల్దార్ ఎస్.నరసిం హారావు, వ్యవసాయ శాఖ అధికారి వి.రవికుమార్, ఆర్ఐ.సారమ్మ, వీఆర్ఓ స్వామి, రైతులు పాల్గొన్నారు.

వాగులో పడి పశువుల కాపరి మృతి

ప్రజాశక్తి - తిరువూరు : వాగులో పడి పశువుల కాపరి మృతిచెందిన ఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... ముష్టికుంట్ల గ్రామానికి చెందిన అరిసెపల్లి వేణు(42) వికలాంగుడు. దీనితో కూలి పనులు చేయలేక గ్రామాల్లోని కొంతమంది గేదెలను మేపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో ఎప్పటిలాగే మంగళవారం పశువులను తోలుకుని పడమటి వాగు వైపు వెళ్ళాడు. ఎన్ఎస్‌పి కాలువకు గండి పడటంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. గేదెలు వాగులో దిగి అవతలి ఒడ్డు వైపు వెళ్లడంతో వాటికోసం వేణు వాగులోకి దిగాడు. అసలే ఒక కాలు సరిగా పనిచేయకపోవడంతో వరద ఉధృతికి వాగులో కొట్టుకు పోయాడు. రాత్రి అయినా భర్త ఇంటికి



రాకపోవడంతో వాగు వైపు గాలించారు. కనిపించక పోవడంతో బుధవారం సమాచారం అందుకున్న తిరువూరు అగ్నిమాపక సిబ్బంది వాగులో గాలించి వేణు మృత దేహాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బాధిత కుటుంబానికి సామినేని పరామర్శ

జగ్గయ్యపేట : పట్టణానికి చెందిన పణితి విజయ్ కుమార్ (ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్) కుటుంబాన్ని ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను బుధవారం పరామర్శించారు. ఆయన సోదరి గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆయన స్వగహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

జగ్గయ్యపేట : పట్టణానికి చెందిన పేరూరి బ్రహ్మ ఉపేంద్రరావు 5వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన సోదరుడు ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం బిల్డింగ్ కమిటీ చైర్మన్ పిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పేరూరి నరసింహారావు సౌజన్యంతో మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్‌లో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి విజయ నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ పెళ్లూరి తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల కోసం స్థల పరిశీలన

జగ్గయ్యపేట : పట్టణంలోని మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల (ఎంఎంఎల్‌పి) కోసం అనువైన ప్రభుత్వ భూమి కొరకు బుధవారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా, నందిగామ ఆర్డీవో రవీంద్రరావు, తహశీల్దార్ నాగరాజు పరిశీలించారు. ఈ మేరకు మండలంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు.

ఎండిఓగా రాజు బాధ్యతలు

ప్రజాశక్తి - వత్సవాయి : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జగ్గయ్యపేట మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసి ప్రమోషన్‌పై ఎంఇఓగా బదిలీ అయ్యారు. వత్సవాయి సూపరింటెండెంట్‌గా గతంలో పనిచేసే జగ్గయ్యపేట సూపరింటెండెంట్‌గా బదిలీ అయ్యి వెళ్లారు. ఇక్కడ సూపరెంటుగా పనిచేసిన శర్మ జగ్గయ్యపేట సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్లారు. బి.రాజు మాట్లాడుతూ కేంద్ర నిధుల సద్వినియోగంతో ఇంటింటికీ నీటికుళాయిలు ఏర్పాటు చేసి తాగునీరు ఇస్తామన్నారు. గ్రామాల్లో ఎల్ఇడి వీధిలైట్ల పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.



దీర్ఘకాల అనారోగ్య పిల్లలకు సాయం, అన్నదానం

జగ్గయ్యపేట : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల సందర్భంగా బుధవారం చిరంజీవి యువత జగ్గయ్యపేట నియోజకవర్గ అధ్యక్షులు వల్లపునేని గోవింద్ అధ్వర్యంలో దిర్గ కాలిక అనారోగ్య పిల్లలకు డ్రై ఫ్రూట్స్ పంపిణీ, అన్నదానం నిర్వహించారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాస్, మునిసిపల్ కౌన్సిలర్ నూకల సాంబ, మాజీ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు చౌడవరపు జగదీష్ పాల్గొన్నారు. చౌడవరపు జగదీష్ శ్రేయస్సు ప్రాజెక్ట్ వారి లేప్రా సొసైటీ లోని దిర్గ కాలిక అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు రూ.10వేలు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సిఎం సహాయనిధి

ప్రజాశక్తి - వత్సవాయి : అనారోగ్యంతో బాధపడుతున్న తుంగా మహేష్ కుటుంబ సభ్యులకు రూ.4.12లక్షలు సిఎం సహాయనిధిని ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య బుధవారం అందజేశారు. పోలంపల్లి గ్రామానికి చెందిన తుంగా మహేష్ కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఆ గ్రామ టిడిపి నాయకులు ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా స్పందించిన తాతయ్య బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. విషయాన్ని సిఎంకు తెలియజేసి వైద్యానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని సిఎం సహాయ నిధి నుండి రూ.412లక్షలు మంజూరు చేయగా మహేష్‌కు అందజేశారు. తాతయ్య



మాట్లాడుతూ ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో టిడిపి ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కిలారు సూర్యనారాయణ, ఆవుల రామారావు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని రాఘవాపురం, పల్లగిరి గట్టు కొండలలో అక్రమంగా తవ్వుతున్న గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్ చేశారు. రాఘవాపురం, పల్లగిరి గట్టు ప్రాంతాల్లో అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలని కోరుతూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో రాఘవాపురం గ్రావెల్ క్వారీలో అక్రమ తవ్వకాలను పరిశీలించారు. అనంతరం నందిగామ ఆర్‌డిఓ కార్యాలయ ఎఓకు వినతి పత్రం అందజేశారు. చుండూరు సుబ్బారావు, పరుచూరి రాజేంద్ర మాట్లాడుతూ రాఘవాపురం, పల్లగిరి గట్లను ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు, ప్రైవేట్ వ్యక్తులు, అధికార పార్టీ నాయకులు, అధికారులు కుమ్మక్కై తరలిస్తున్నారని విమర్శించారు.



సౌమ్యకు ఎంపి పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : విజయవాడలో కొంతకాలంగా స్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్న నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) బుధవారం కలిసి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

'కస్తూరిబాయి'లో సిబిఎస్ఇ బేస్ లైన్ పరీక్ష

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిధిలోని రంగాపురం కస్తూరిబాయి విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న 37 మంది విద్యార్థులకు సిబిఎస్ఇ అసెస్‌మెంట్ బేస్ లైన్ ఎగ్జామినేషన్ ప్రారంభమైంది. బుధవారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షను రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధర్మశీల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్ వి.మహేశ్వరి, ఎంఐఎస్. కోఆర్డినేటర్ కె.రమేష్ పరిశీలించారని ప్రిన్సిపాల్ శ్యామల తెలిపారు.



వ్యర్థాలు తిని ఆవు మృతి

ప్రజాశక్తి - నందిగామ : వారం రోజుల క్రితం రోడ్డు మీద ఈనిన ఆవు అనారోగ్యానికి గురైతే గో సేవకులు రెండు రోజుల క్రితం హాస్పిటల్‌లో చేర్పించగా బుధవారం తెల్లవారుజామున మృతిచెందింది. రోడ్డు పక్కన క్యారీ బ్యాగులు, వ్యర్థాలు తిని కడుపులో విషవాయువులు చేరాయని, వయస్సు కూడా ఎక్కువ ఉండటంతో ఆవు జీర్ణించుకోలేక పోయిందని నందిగామ పశువైద్యులు తెలిపారు. గ్యాస్ ఎక్కువగా ఉత్పత్తి అయి తెల్లవారుజామున మృతిచెందిందని వైద్య సిబ్బంది రామస్వామి తెలిపారు. అనంతరం గోసేవకులకు తెలుపగా పొక్లెయిన్ సాయంతో ఆవును ఆస్పత్రి నుండి స్మశాన వాటికకు తరలించారు.

దత్తత గ్రామంలో మొక్కలు నాటిన విద్యార్థులు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జున కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోని సిఎస్ఇ - డేటా సైన్స్ విభాగం విద్యార్థులు, సర్వీస్ స్పెక్ట్రం క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గుంటురు జిల్లాలోని తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామన్ని దత్తత తీసుకుని బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలలు, ఆలయాలు, పార్కులు, నదీతీరాలు మరియు గ్రామ మార్కెట్ వంటి ప్రధాన ప్రాంతాల్లో పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొనివృక్షారోపణ కార్యక్రమాన్ని చేపట్టారు. చిర్రావూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి సర్వీస్ స్పెక్ట్రం క్లబ్ నిర్వహించే పలు కార్యక్రమాలక శ్రీకారం చుడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతి డాక్టర్ అక్బర్, అధ్యాపక సభ్యులు వి. నవ్యశ్రీ, ప్రియాంక, సురేష్, షాజహాన్, అనూష, క్లబ్ ప్రెసిడెంట్ విశ్వ పాల్గొన్నారు.



మురుగునీరు తొలగించిన దృశ్యం

మురుగునీరు తొలగింపు

● ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పెడన : ఈనెల 20వ తారీకు తేదీన 15వ తేదీన ప్రజాశక్తిలో 'మురుగు నీటిలోనే జీవనం' అన్న కథనంపై మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య స్పందించారు. వరుసగా సెలవు దినాలు ఉండటంతో సోమవారం డ్రైనేజీల్లోని తొలగించారు. మురుగు నీటిలో నానుతున్న యానాదులు గుడిసెలే కాకుండా రామలక్ష్మి కాలనీ లోని పలు రోడ్లలో మురుగునీటిని తరలించారు. దీంతో ఆయా 19, 21 వార్డుల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



రహదారి పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కుమార్ రాజా

రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే గ్రామాలు అభివద్ధి చెందుతాయని పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని కపిలేశ్వరం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు పనులను ఎంఎల్ఎ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. డ్రైనేజీ సమస్యలు లేకుండా పనులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఇ నాగమల్లేశ్వర రావు, ఆర్ఆర్బి అధికారులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

మున్సిపల్ కమిషనర్‌కు సత్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ నగరపాలక సంస్థగా మచిలీపట్నాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టి జిల్లా కలెక్టర్ చేత ఉత్తమ కమిషనర్ గా అవార్డు పొందిన కమిషనర్ బాపిరాజును సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టి రత్నం ఆద్వర్యంలో బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. అశోక్ కుమార్,కునపురెడ్డి రామ శేష రావ్, పాలక సంస్థ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గల8,9 వార్డులలోని రెండు సిసి రోడ్లను పంచాయతీ నిధులతో నిర్మించినట్లు గ్రామ సర్పంచ్ పంప్రాజు లంకమ్మ ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ వార్డులలోని కొండవీటి సుబ్బారావు ఇంటి వద్ద నుండి రేపల్లె గోపాలస్వామి ఇంటి వరకు గల 100 మీటర్ల రోడ్డు, తక్కెళ్ళ శశిరేఖ ఇంటి వద్ద నుండి పంప్రాజు శ్రీనివాసరావు ఇంటి వరకు గల 80 మీటర్ల రోడ్డులను గ్రావెల్ జీఎస్పీతో రోడ్లు అభివద్ధి చేసినట్లు చెప్పారు. ఈ రహదారుల నిర్మాణం సర్పంచ్‌తో పాటు ఇన్చార్జి కార్యదర్శి ఎలవర్తి రమాకుమారి పర్యవేక్షణలో జరిగాయి.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : మద్యం దుకాణాల్లో పనిచేస్తున్నా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతీనెల సమయానికి జీతాలు అందేలా చూడాలని వైన్ షాప్స్ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వైన్ షాప్స్ ఉద్యోగులు విజయవాడ రూరల్ మండలం నిడమానూరు లోని ఐఎంఎఫ్ఎల్ డిపో మేనేజర్ కి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతి నిధులు మాట్లాడుతూ డిపో మేనేజర్‌కు నెలాఖరు వచ్చిన జీతాలు అందని పరిస్థితులు గురించి వివరించమని, తమ సమస్యలను ఉన్నతాధికారులు దష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసే విధంగా కషి చేస్తామని తెలిపారన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్టోబరు 1 నుంచి నూతన మద్యం పాలసీ తీసుకుని వస్తామని ప్రకటించడంతో బేవరేజ్ సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగాలు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నూతన మద్యం విధానాన్ని తీసుకువచ్చి తమ ఉద్యోగాలు తొలగించే పరిస్థితి వస్తే.. ఇతర సంస్థల్లో నైనా తమకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు కల్పించాలని కోరారు.



వినతి పత్రం ఇస్తున్న ఉద్యోగులు

నిరాధార ఆరోపణలు తగవు

ప్రజాశక్తి - గుడివాడ : గుల్జార్ చౌక్ మసీద్ గత కమిటీలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలను ఖండిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం అన్నారు. బుధవారం స్థానిక నైజం పైటలోని షేక్ ఇబ్రహిం స్వగృంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన హయాంలో జరిగిన లావాదేవీల బ్యాంక్ రికార్డులను చూపించారు. గుల్జార్ చౌక్ మసీదు వ్యవహారంలో ప్రస్తుత వైకాపా కమిటీ పూర్తి అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. నిరాధార ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు తెలిపారు. కనీసం జనరల్ బాడీ సమావేశం కూడా లేకుండా గత డిసెంబర్ నెలలో అప్పటి వైకాపా ప్రభుత్వం దొంగచాటుగా కమిటీని వేసింద న్నారు. ఆ కమిటీ వేసిన విషయాన్ని కూడా తమకు మార్చి నెలలో తెలియచేసారన్నారు. వారు ఇచ్చిన సమా చారం మేరకు మసీదు తాళాలు ఇచ్చామని,రికార్డులపై అనుమానాలు ఉంటే ప్రశ్నిస్తే తాము అప్పుడే సమాధానం చెప్పే వారమన్నారు. శుక్రవారం మసీదుకు వచ్చి రికార్డులను అందరి ముందు ఉంచుతానని, తనపై ఆరోపణ చేసిన వారిలో ఎవరికైనా దమ్ముంటే రికార్డులను తనిఖీ చేసుకోవచ్చనీ ఇబ్రహీం సవాల్ చేశారు. ఈ సమావేశంలో పలువురు మైనార్టీ పెద్దలు, గుల్జార్ చౌక్ మసీద్ దుకాణ లీజూదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షేక్ ఇబ్రహీం

రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



టీబీ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న జిల్లా క్షయ నివారణ అధికారి ఏ. వెంకట్రావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రధానమంత్రి టీవీ ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం జిల్లా క్షయ నివారణ అధికారి ఏ వెంకట్రావు, వైద్యశాల సూపర్డెంట్ ఎం జయ కుమార్ టిబి రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ రోగులందరూ బలమైన పౌష్టికాహారాన్ని తీసుకుంటూ క్రమం తప్పకుండా మందులు వాడడం ద్వారా క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవచ్చునని తెలిపారు. వైద్యశాల సూపర్డెంట్ జయ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియ జేశారు. అవనిగడ్డ మండల హెల్త్ సూపర్వైజర్ కే తారక రామారావు, జిల్లా టి బి పి పి ఎం కోఆర్డినేటర్ ఎన్ మధుసూదన్‌రావు, ల్యాబ్ సూపర్వైజర్ టి రాజేష్ పాల్గొన్నారు.

కృష్ణాపురంలో 'పొలంబడి'

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులు సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడే పంటలను ఎప్పటికప్పుడు సంరక్షించుకోవాలని వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని బుధవారం కృష్ణాపురం గ్రామంలో పొలంబడి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట చేలలో నీటి నిల్వలు ఉండేలా చూసుకోవా లన్నారు. ఎరువులు తగిన మోతాదులో వాడాలని తెలిపారు. శాస్త్రవేత్తలు ప్రేమ రంజిత, ఏవి చౌద,రి వెంకటేశ్వరరావు, రాకేష్ పాల్గొన్నారు.



కృష్ణాపురంలో పొలంబడి నిర్వహిస్తున్న దృశ్యం



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

విజయవాడ : ప్రత్యేక విద్యుత్ అదాలత్ సూపర్ డెంట్ ఇంజనీరింగ్ కార్యాలయంలో రిటైర్ జిల్లా సెషన్ జడ్జి, ఎపిఎస్‌పిడిసిఎల్ చైర్‌పర్సన్ ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో జరిగింది. సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, విఎంసి ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు, జిల్లా కమిటీ సభ్యులు టి ప్రవీణ్, టి.దుర్గారావు, కె.భాస్కర్ తదితరులు అర్జీ అందించారు. ట్రూ అప్ కరెంట్ చార్జీలు రద్దు చేయాలని, ఫ్రిపైడ్ స్మార్ట్ మీటర్ల రద్దుచేయాలని, ఓవర్ లోడ్ చార్జి వసూలు నిలిపివేయాలని, కరెంట్ కోతలు అపాలని, ,లోవోల్టేజీ,హైవోల్టే వలన నష్టపోయిన వినియో దారులకు నష్టపరిహారం చెల్లించాలని, ట్రాన్స్ఫార్మర్స్ కెపాసిటీ పెంచాలని, సిబ్బంది సంఖ్యను పెంచాలని కోరారు.

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

● మంత్రి సవితకు రజక వృత్తిదారుల సంఘం వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా రజకుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రజక అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్‌కు విధివిధానాలు రూపొందించి, బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం నాయకులు బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ ఇస్త్రీ చేస్తున్న రజకు వృత్తిదారులకు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 200 యూనిట్లు ఉచిత కరెంటు వెంటనే మంజూరు చేయాలని, వృత్తిదారులకు పట్టణ కేంద్రాల్లో అధునాతనమైన యంత్రాలతో మోడ్రన్ ధోబి ఘాట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి బీసీ తరగతుల వారికి రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని, 50 ఏళ్లు నిండిన ప్రతి వృత్తిదారునికి వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తామని, ఆదరణ పథకం ద్వారా ప్రతి వృత్తి దారునికి పరికరాలు అందిస్తామని ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర కోశాధికారి వి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.సుబ్బారావు, డి.శ్రీనివాసరావు, ఎన్.నాగేశ్వరరావు మంగళగిరి- తాడేపల్లి నగర గౌరవాధ్యక్షులు ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి విసితో సిబ్బంది భేటీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావును యునివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ అధికారి, సిబ్బంది బుధవారం కలిశారు. వర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్ పై జరుగుతున్న కార్యక్రమాలను యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్కే మహమ్మద్ రఫీ, స్కిల్ కాలేజీ కో-ఆర్డినేటర్ జివిఎస్.సాయికుమార్, స్కిల్ కాలేజీ వార్డెన్ ఎన్.కృపానందం వివరించారు. ముఖ్యంగా కాస్కేడింగ్ స్కిల్, ఎకో సిస్టం, స్కిల్ హిబ్స్, స్కిల్ కాలేజి, స్కిల్ యూనివర్సిటీ, ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా తెస్తున్న స్కిల్ సెన్సస్ కార్యక్రమాలు గురించి వివరించారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధి కోసం తగిన సహకారం అందిస్తామని వీసీ చెప్పారు.



మాకినేని బసవ పున్నయ్య స్టేడియంను అభివృద్ధి చేస్తాం : ఎంపి

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సింగ్ నగర్ ప్రాంతంలోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేడియంలో జరగాల్సిన అభివృద్ధి పనులను ఎంపి కేశినేని శివనాథ్‌కు వివరించిన ఎంఎల్ఎ బోండా ఉమామహేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఈ స్టేడియం గురించి పట్టించుకునే నాధుడు లేడన్నారు. ఈ స్టేడియంను అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడుతుందని ఉదయం వాకర్స్ వ్యాయామం చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని యువత ఆటపాటలకు ఎంతో ఉపయోగపడుతుందని సింగ్ నగర్ అభివృద్ధికి ఎంతో సహకరిస్తుందని కాబట్టి దీనిపై ఒక కమిటీ వేసి త్వరలో అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం కంచల గ్రామంలో బుధవారం జిల్లా ప్రత్యేక అధికారి ఉమాదేవి పలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం మధ్యాహ్న భోజన పథకం పనితీరు విద్యాబోధనపై పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పెరటి మొక్కల పనితీరు, చిన్నారుల భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు వైరల్ ఫీవర్స్ అంటూ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సమస్యలు ఎప్పటికప్పుడు ఆరోగ్య కార్యకర్తలు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల్లో హెల్త్ చెకపోలు చేయాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ భాగ్య రేణుక, సూపర్వైజర్ వెంకట్రావమ్మ, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

గడ్డమడుగు లోయ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మైలవరం : జి.కొండూరు మండల పరిధిలోని గడ్డమడుగు లోయ ప్రాంతంలో 62 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని వారికి కనీసం మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. గడ్డమడుగు లోయ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జి.కొండూరు తహశీల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 62 కుటుంబాల వారు ఎన్నో ఏళ్లుగా లోయ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నారని ప్రభుత్వాలు ఎన్ని మారిన వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు అధికారులు విఫలమయ్యారని అన్నారు. ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని, ఆధార్ కార్డులు మంజూరు చేయాలని, ఇల్లు లేని వారికి స్థలం ఇవ్వాలని, ప్రభుత్వమే వారికి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మహేష్, జి.కొండూరు మండల కార్య దర్శి కె.బాలకృష్ణ, కమిటీ సభ్యులు పి.సాంబశివరావు, కోటేశ్వరరావు, ప్రసాద్‌రావు, పార్టీసానుభూతిపరులు పాల్గొన్నారు.



ఎన్‌జిఒ సంఘం కృషి ఫలితమే ఉద్యోగుల క్రమబద్ధీకరణ

ఎపి ఎన్‌జిఒ నేత ఎ. విద్యాసాగర్



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ చేసిన కృషి, పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యాయని ఏపీ ఎన్జీవో నేత ఎ.విద్యాసాగర్ అన్నారు. సంఘ రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వంపై తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగానే మెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులకు విద్యాసాగర్ సభ్యత్వ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 70 సంవత్సరాలకు పైబడి సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ఎనలేని కృషిచేసిందన్నారు. నాల్గో తరగతి ఉద్యోగులు మొదలుకొని ఉన్నతాధికారి వరకు నేడు ప్రభుత్వం నుండి పొందుతున్న ప్రతి లబ్ధి వెనుక ఎపి ఎన్జీవో అసోసియేషన్ నాయకుల కృషి పట్టుదల త్యాగాల ఫలితముందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరిని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కుటుంబ సభ్యునిగా తాము భావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా నేతలు డి.సత్యన్నారాయణ రెడ్డి, బి.సతీష్ కుమార్, బివి.రమణ, ఎం.రాజుబాబు, ఎం.నాగార్జునరావు, జి.రామ కృష్ణ, డి.విశ్వనాథ్, సిహెచ్.దిలీప్ కుమార్, కె.శివలీల, నగర శాఖ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, ఎస్‌కె.నజీరుద్దీన్, సిహెచ్.మధుసూధనరావు, మెడికల్ కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.


ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనుల గుర్తింపునకు సభలు

ప్రజాశక్తి - వత్సవాయి : మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకంలో భాగంగా 24 -25 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 25 గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఇజిఎస్ పనులు గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.రాజు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ ఇ.తిరుపతిరావు ఆధ్వర్యంలో సింగవరం చిట్యాల కన్నివేడు చిన్న మొదగుపల్లి, టిఎం.శ్రీనివాసరావు స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో తాళ్లూరు మాచినేని పాలెం ఖమ్మంపాడు, ఈసీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో డబ్బాకుపల్లి పెంటేలవారిగూడెం పోలంపల్లి పోచవరం ఎపిఒ ఎస్.మాధవరెడ్డి ఆధ్వర్యంలో గోపినేనిపాలెం, మంగోల్లు, దేశపాలెం, పెద మధు పల్లి, బిఎఫ్‌టివి.తిరుపతిరావు సమక్షంలో భీమవరం, మక్కపేట. ఇందుకుపల్లి, రామచంద్రపురం, సి.ఒ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వేముల నర్వ వేమవరం ఆలూరుపాడు, లింగాల తదితర గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి, భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కెవి టీచర్స్ కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఈనెల 22న గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకూ టీచర్స్ కాలనీ, అప్నా బజార్ రోడ్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, దర్గా ప్లాట్స్, 450 ఎస్ఎఫ్‌టి బ్లాక్‌ల వరకు విద్యుత్ నిలిపి వేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ బుధవారం ప్రకటనలో తెలిపారు.

మైలవరం సిఐగా చంద్రశేఖర్



ప్రజాశక్తి - మైలవరం : మైలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా దాడి చంద్రశేఖర్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ సిబ్బంది చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో జూద క్రీడలు ఎవరైనా నిర్వహిస్తే చర్యలు తప్పవు అన్నారు.

పలుచోట్ల చోరీలు

జగ్గయ్యపేట: పట్టణంలోనీ బలుసుపాడు రోడ్డులో వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం సమీపంలో మంగళవారం అర్ధరాత్రి కమిషన్ వ్యాపారి కొత్త రమేష్ దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఉదయాన్నే దుకాణం తీసేందుకు రమేష్ రాగా తాళాలు పగలగొట్టి ఉండటంతో చోరి జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు లక్ష రూపాయలు నగదు అపహరణకు గురైనట్టు యజమాని తెలిపారు. పట్టణంలోనీ మార్వడి సందులో ట్రెండ్స్ రెడీమెడ్ దుకాణంలో సుమారు రూ.లక్ష విలువ గల దుస్తులు అపహరణకు గురైనట్లు సమాచారం. మరో మూడు దుకాణాల షెట్టర్స్ పగల గొట్టిన దొంగలు చోరీకి యత్నించినట్లు సమాచారం. బాధితుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సిసి కెమెరాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - విసన్నపేట : అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని లలిత సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో లలిత రామకృష్ణ విస్సన్నపేట ఎన్టీఆర్ కాలనీలో ఎలాంటి ఆసరా లేని వృద్ధులను గుర్తించి వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి ఒక బియ్యం బస్తా, కూరగాయలు, సరుకులు అందజేశారు. ఆసుపత్రిలో ఉన్న మరో వ్యక్తికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సెల్ షాప్ రెడ్డి, కోట.కిషార్, రంగా సహచర బృందం పాల్గొన్నారు.

బ్రిడ్జి గుంతలమయం

చనుమోలు వెంకట్రావు బ్రిడ్జిపై ప్రమాదాల బారిన వాహనదారులు, పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ సితార జంక్షన్ నుండి కబేళా మీదుగా విజయవాడ రూరల్ ప్రాంతం జక్కంపూడి తదితర ప్రాంతాలకు వెళ్ల చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ బ్రిడ్జి గుంతల మయంగా ప్రయాణం నరకమయంగా తయారైందని వాహనదారులు లబో దిబో మంటున్నారు. గత ఆరు నెలలు పైగా సివిఆర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై గుంతలు పడి కంకర బయటపడి ఇనుప చువ్వలు బయటపడటంతో అటుగా ప్రయాణం ప్రమాదభరితంగా మారింది. ఇటుగా ప్రతిరోజూ వేలాది భారీ వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులు, వేలాది ఆటోలు, ద్విచక్ర వాహనాలు తిరుగుతుంటాయి. ముంబై, హైదరాబాద్, విశాఖ ఇలా పలు జిల్లాలకు వెళ్లాల్సిన భారీ వాహనాలు, టిప్పర్లు గొల్లపూడి మీదుగా అట్కిన్‌సన్ స్కూల్, కబేళా మీదుగా చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ బ్రిడ్జికి చేరుకుంటాయి. దీంతో గుంతలు పడి ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని వాపోతున్నారు. ఈ ఫ్లైఓవర్ గుండా ప్రతినిత్యం వేలాది వాహనాలు, కార్లు, లారీలు సింగ్‌నగర్ పైపులరోడ్డు, గన్నవరం ఎయిర్‌పోర్టు. ఏలూరు తదితర ప్రాంతాలకు వెళ్ళటానికి కూడా ఇదే మార్గం కావటంతో బ్రిడ్జిపై గుంతలు అతి ప్రమాధ భరితంగా మారాయి.

జక్కంపూడికి - సింగ్‌నగర్ రింగ్ వద్ద కూడా చిధ్రమైన రోడ్డు...



బ్రిడ్జిపై పడిన గోతులు, బయటికి వచ్చిన ఊసలు



అధ్వానంగా ఉన్న సింగ్‌నగర్ వెళ్లే దారి

చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ పైనుండి జక్కండి, సింగ్‌నగర్ వెళ్ల మార్గంలో రింగ్ వద్ద రోడ్డు ఛిద్రమై కంకరరాళ్ల బయటపడి ప్రమాదభరితంగా మారిపోయింది. దీంతో లారీలు, టిప్పర్లు, పది టైర్ల వాహనదారులు పలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఇక ద్విచక్ర వాహనదారులైతే స్కిడ్ కావటంతో జారి పడిపోవటంతో గాయాలపాలు అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ మార్గంలో రోడ్లను బాగుచేయాలని వాహనదారులు, ప్రజలు వేడుకుంటున్నారు.

కూనపరాజుపర్వ అభివృద్ధికి కృషి : వసంత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: వందరోజుల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేస్తామని ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. రెడ్డిగూడెం మండలం కూనపరాజుపర్వ గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ కూనపరాజుపర్వ గ్రామాభివృద్ధికి ఇప్పటికే రూ.60 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. అనంతరం గ్రామంలో శ్రీ గౌతమి హైస్కూల్‌ను ప్రారంభించారు. అనంతరం ఇటీవల కాలంలో మృతి చెందిన మాజీ ఎంపిపి తోటకూర నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. స్థానిక ఎన్‌డిఎ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.



ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ వినతి

జగ్గయ్యపేట: ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌లను రద్దు చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు తహశీల్దార్ కార్యాలయపు ప్రతినిధికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సంతోష్ కుమార్, లంకపల్లి రవి, గార్లపాటి వెంకన్న పాల్గొన్నారు.